**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: 

విజయవాడ,
తేది : మార్చి 15, 2017.

## అప్పులపై ఆధారపడిన ఆంధ్రా బడ్జెట్

రాష్ట్ర అప్పు ఎన్నడూ లేని విధంగా రెండు లక్షలకోట్ల రూపాయలు దాటిపోయింది. 2015-16 మార్చి నాటికి లక్షా 48 వేలకోట్లు ఉన్నది నేడు 2 లక్షల 16వేల కోట్లకు చేరింది. ఏటా 20 వేల కోట్లు చొప్పున అప్పు పెరిగింది. ప్రపంచబ్యాంకు, జైకా, హడ్కో, నాబార్డు వంటి సంస్థల నుండి తెచ్చే అప్పుల గురించి ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో పదేపదే ప్రస్తావించడం చూస్తే ప్రభుత్వం అప్పులపై ఎంతగా ఆశ పెట్టుకుందో విదితం చేస్తుంది. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయి ఊసెత్తకుండా ప్రపంచ బ్యాంకు రుణం మంజూరవుతుంది కనుక నిధుల కొరత రాకపోవచ్చని రాష్ట్ర ఆర్థిక మంత్రి భరోసానివ్వడం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడమే. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి నిర్దిష్ట కేటాయింపులు చేయడం గానీ కేంద్రం నుండి రావలసిన అభివృద్ధి ప్యాకేజి గురించి గానీ మాట్లాడకుండా ప్రైవేటు రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేస్తామని సరిపెట్టడం ఘోరం. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం నుండి రావలసిన బడ్జెట్ లోటు భర్తీ, ఇతర నిధుల విషయం ప్రస్తావించకపోవడం బిజెపికి రాజకీయ లొంగుబాటును బహిర్గతం చేస్తోంది.

రైతుల గురించి ఎన్ని తీపికబుర్లు చెప్పినా వ్యవసాయం, అనుబంధ రంగాలకు గత ఏడాది సవరించిన బడ్జెట్‌లో 6.4 శాతం నిధులు కేటాయించగా కొత్త బడ్జెట్‌లో 5.79 శాతానికి తగ్గించడం ప్రభుత్వ నిజస్వరూపాన్ని వెల్లడిస్తోంది. కరువు, తుఫాన్ తదితర వైపరీత్యాలు పెరిగినా వ్యవసాయ ఉత్పత్తిలో అభివృద్ధి సాధించామని ప్రభుత్వం చెప్పుకోవడం బుకాయింపు మాత్రమే. రైతులు, కౌలుదారుల ఆత్మహత్యలు, వ్యవసాయ కార్మికుల భారీ వలసల నేపథ్యంలో వాటి నివారణకు బడ్జెట్‌లో చర్యలు లేవు. రాష్ట్రంలో 20 లక్షలమందికి పైగా కౌలు రైతులుండగా కేవలం 80,082 మందికి మాత్రమే రూ.202 కోట్లు బ్యాంకు రుణాలు అందినట్లు సాక్షాత్తూ వ్యవసాయ మంత్రి వెల్లడించడం ప్రభుత్వ డొల్లతనాన్ని విదితం చేస్తుంది. గత బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకం కింద కుటుంబానికి 74 రోజుల పని రోజుకి 194 రూపాయల వేతనం కల్పిస్తామని పేర్కొన్నారు. కానీ ఆచరణలో కుటుంబానికి 45 రోజులు పని కల్పించారు. సగటు వేతనం 141 రూపాయలు మాత్రమే చెల్లించారు.

అభివృద్ధి సూచికలలో కీలకమైనవి విద్య, వైద్య రంగాలు. ప్రాథమిక విద్యకు గత బడ్జెట్‌లో రూ.9,312 కోట్లు కేటాయించి దాన్ని ఈ బడ్జెట్‌లో రూ.9,244 కోట్లకు తగ్గించడంతో ప్రభుత్వ చిత్తశుద్ధి బోధ పడుతుంది. నిరంతరం తెలుగు జపం చేసే ప్రభుత్వం భాషాభివృద్ధికి సైతం నిధులను తగ్గించడం ఘోరం. గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.49.78 కోట్లను కొత్త బడ్జెట్‌లో రూ.46.43 కోట్లకు కుదించారు. సాంకేతిక విద్యకు గత బడ్జెట్‌తో పోలిస్తే సుమారు వంద కోట్లు కోత విధించడం అన్యాయం. రాష్ట్రమంతటికీ ప్రజారోగ్యానికి పెంపుదల రూ.36 కోట్లు మాత్రమే కేటాయించి అర్బన్ వైద్య సేవలకు రూ.530 కోట్లకు పెంచారు. పిపిపి పేరిట ఇప్పటికే అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్వహణను అప్పగించిన అపోలో హాస్పిటల్స్‌కే ఆ సొమ్మంతా దొడ్డిదారిన కట్టబెట్టడమే. అంతే గాక వైద్య కళాశాలల్లో పిజి సీట్లు పెరుగనున్నాయన్న నేపథ్యంలో వైద్య విద్య కేటాయింపుల్లో రూ.30 కోట్లు కోత విధించడం అన్యాయం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి